ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -47 పేజీలు - 08 వెల - 06/-

గురువారం 29 మే 2025

# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

### మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక

- ఎన్నికను ప్రకటించి..ప్రమాణం చేయించిన వర్ల రామయ్య
- బాబుకు మద్దుతగా పలువురు నామినేషన్లు
- గత 30 ఏళ్లుగా వరుసగా ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు
- శక్తి ఉన్నంత వరకు ప్రజలకోసం పనిచేస్తానని బాబు హామీ
- శాంతిభద్రతల పరిరక్షణే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం
- రాయలసీమ, ఉత్తరాంధ్ర సర్వతోముఖాభివృద్ధికి ప్రణాళికలు

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఆయన, కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండవ రోజున మరోసారి ఈ పదవికి ఎంపికయ్యారు. పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య, చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ముఖ్యమంత్రి పార్టీ శ్రేణులను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రగతికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టతనిచ్చారు.



కడప,**మే 28 రిపబ్లిక్ న్యూస్** ముందుగా, తనను ఏకగ్రీవంగా ఎన్నుకుని గురుతర బాధ్యతను అప్పగించిన పార్టీ నేతలు, కార్యకర్తలందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. "తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం, బలగం" అని ఆయన ఉద్ఘాటించారు. కడప మహానాడు విజయవంతం కావడం పట్ల, ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. ఈ మహానాడులో ఆరు తీర్మానాలు, అర్థవంతమైన చర్చల ద్వారా రాబోయే 40 ఏళ్లకు ప్రణాళికలు రచించుకున్నామని, ప్రపంచపటంలో తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలబెట్టే సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మహానాడుకు ప్రకృతి కూడా సహకరించిందని పేర్కొన్నారు.

మిగతాది 2లో...

## యువగళం పై పుస్తకం

### మహానాడు వేదికపై ఆవిష్కరించిన చంద్రబాబు



కడప,**మే 28 రిపబ్లిక్ న్యూస్** వైకాపా అరాచక పాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'ద వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ మహానాడు వేదికపై జరిగింది. తొలి ప్రతిని యువనేత నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు– లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాలను మిగతాది 2లో...

## చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

- కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని పవన్ ఆవేదన
- నిందితుడిని శిక్షించి, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని పిలుపు



2లో

## రాజ్యసభకు కమల్ హాసన్

- 2024 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు రాజ్యసభ సీటు
- కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే ప్రకటన
- రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు
- ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు



2లో

## ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

2025-26 ఖరీఫ్‌కు 14 పంటల కనీస మద్దతు ధర పెంపు

వరి ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 2,369కి చేరింది

నైజర్‌సీడ్‌కు అత్యధికంగా రూ. 820 పెరుగుదల

సవరించిన వడ్డీ రాయితీ పథకం కొనసాగింపునకు ఆమోదం

కిసాన్ క్రెడిట్ కార్డుపై రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు



**మే 28 రిపబ్లిక్ న్యూస్**
దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి 14 రకాల పంటలకు కనీస మద్దతు ధరను (ఎంఎస్‌పీ) పెంచుతూ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. మిగతాది 2లో...

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని

సీఎం చంద్రబాబును ఉద్దేశించి మాజీ మంత్రి మరోసారి సంచలన వ్యాఖ్యలు

ఎన్‌టీఆర్‌ను చంద్రబాబు

వెన్నుపోటు పొడిచారన్న పేర్నినాని

చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని వ్యాఖ్య

ఆ పాపాల వల్లే పై నుంచి ఎన్‌టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని విమర్శ



2లో

## ఉద్రిక్తతల మధ్య సరిహద్దుల్లో మాక్ డ్రిల్



పాక్ సరిహద్దు జిల్లాల్లో మే 29న మాక్ డ్రిల్‌కు భారత ప్రభుత్వం సన్నాహాలు

గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్ము కశ్మీర్‌లలో ప్రజలకు అవగాహన కార్యక్రమం

అత్యవసర పరిస్థితుల్లో స్పందించే తీరుపై స్థానికులకు శిక్షణ

**మే 28 రిపబ్లిక్ న్యూస్**
పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకుంటున్న రాష్ట్రాల్లోని జిల్లాల్లో ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా మే 29వ తేదీన ఒక మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమం ద్వారా సరిహద్దు ప్రాంతాలమిగతాది 2లో...

## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్





ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం

కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు

కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ

బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి

చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు

ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్

హైదరాబాద్,**మే 28 రిపబ్లిక్ న్యూస్**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు.మిగతాది 2లో...

## టీడీపీ తెలుగు డ్రామా పార్టీ

- సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు
- సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు
- సత్తా అంటే సూపర్ సిక్స్ హామీల అమలు
- ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడగ గలరా
- మహానాడుపై జగన్ సూటి ప్రశ్న



2లో

## చిన్నారులపై అఘాయిత్యాలు
# ఇంకా ఎంతకాలం?

● కడప జిల్లా కంబాలదిన్నెలో మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య

● ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి



**అమరావతి,మే 28 రిపబ్లిక్ న్యూస్**

వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రి అనిత గారిని ఆయన కోరారు.

చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# రాజ్యసభకు కమల్ హాసన్



**అమరావతి,మే 28 రిపబ్లిక్ న్యూస్**

ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది.రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఏన్నాయి.ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం. దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు.2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే – ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.

# టీడీపీ తెలుగు డ్రామా పార్టీ



**అమరావతి,మే 28 రిపబ్లిక్ న్యూస్**

కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగుతోన్న వేళ.. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన.. దమ్మంటే కడపలో మహానాడు పెట్టడంకాదు...రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకోగలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు.. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు.. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని–కై–న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశాం.. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చాం.. సీఎం కార్యాలయం నుంచి ప్రతి కార్యాలయంలోనూ కూడా మేనిఫెస్టో పెట్టాం.. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ దాన్ని అమలు చేసేట్టు–గా చేశాం.. 99శాతం హామీలను అమలు చేశాం.. అంత గొప్పగా ప్రజలకు మేలు చేశాం.. అందుకనే అప్పటి స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

# ఖరీఫ్ పంటలకు మద్దతు ధర

(మొదటి పేజి తరువాయి)

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) ఈ ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. ఈ విషయాన్ని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. పెంచిన ధరల ప్రకారం, సాధారణ రకం వరి ధాన్యం కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 69 పెరిగి రూ. 2,369కి చేరింది. అదే విధంగా 'ఏ' గ్రేడ్ రకం వరి ధాన్యం ధర క్వింటాల్‌కు రూ. 2,389గా నిర్ధారించారు. ఈసారి అత్యధికంగా నైజర్‌సీడ్ (ఒడిసలు) ఎంఎస్‌పీ క్వింటాల్‌కు రూ. 820 పెరిగింది. ఆ తర్వాతి స్థానాల్లో రాగి (రూ. 596), పత్తి (రూ. 589), నువ్వులు (రూ. 579) ఉన్నాయి. మొక్కజొన్న ఎంఎస్‌పీ రూ. 2,225 నుంచి రూ. 2,400కు పెరిగింది. నూనెగింజల విషయానికొస్తే, వేరుశనగపై రూ. 480, పొద్దుతిరుగుడు విత్తనాలపై రూ. 441, సోయాబీన్‌పై రూ. 436 చొప్పున మద్దతు ధరను పెంచారు. పప్పుధాన్యాలలో కంది మద్దతు ధర రూ. 450, పెసరపప్పు రూ. 86 పెరగ్గా, మినుములకు రూ. 400 అదనంగా లభించనుంది.

రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయ రంగంలో ఇబ్బందులను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుందని తెలుస్తోంది. జూన్‌లో ప్రారంభమయ్యే రుతుపవనాల సాగు సీజన్‌కు ముందే ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. ఇది రైతులు ఏ పంటలు వేయాలనే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి దోహదపడుతుంది. మార్కెట్‌లో ధరలు పడిపోయినప్పటికీ, రైతులకు కనీస గిట్టుబాటు ధర లభించేలా ఎంఎస్‌పీ భరోసా కల్పిస్తుంది.కనీస మద్దతు ధరల పెంపుతో పాటు, సవరించిన వడ్డీ రాయితీ పథకాన్ని (%వీ×ూా%) 2025–26 ఆర్థిక సంవత్సరానికి కూడా కొనసాగించాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఈ పథకం కింద రైతులకు ఇచ్చే స్వల్పకాలిక రుణాలపై ప్రస్తుతం ఉన్న 1.5% వడ్డీ రాయితీ యథాతథంగా కొనసాగుతుంది.

కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) ద్వారా రైతులకు సులభంగా రుణాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద రైతులు రూ. 3 లక్షల వరకు స్వల్పకాలిక రుణాలను 7% వడ్డీకే పొందవచ్చు. ఇందులో 1.5% ప్రభుత్వం రాయితీగా భరిస్తుంది. దీంతో రుణాలిచ్చే బ్యాంకులకు, సంస్థలకు భారం తగ్గుతుంది. అంతేకాకుండా, తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే రైతులకు అదనంగా 3% ప్రోత్సాహక రాయితీ (%ూ=×%) లభిస్తుంది. దీనివల్ల రైతులకు కేవలం 4% వడ్డీకే రుణం అందుబాటులోకి వస్తుంది. పశుసంవర్ధక లేదా మత్స్య పరిశ్రమ కోసం రుణాలు తీసుకునే వారికి రూ. 2 లక్షల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుంది.

# ఉద్రిక్తతల మధ్య సరిహద్దుల్లో మాక్ డ్రిల్

ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు, ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వారిని సన్నద్ధం చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది.పంజాబ్, గుజరాత్, రాజస్థాన్‌లతో పాటు కేంద్రపాలిత ప్రాంతమైన జమ్ము కశ్మీర్‌లోని ఎంపిక చేసిన సరిహద్దు జిల్లాల్లో ఈ మాక్ డ్రిల్‌ను చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే సూచనలు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల పహల్గామ్ వద్ద జరిగిన ఉగ్రవాద దాడి అనంతరం భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితుల దృష్ట్యా పౌరుల సంసిద్ధతను పెంచడం అత్యవసరమని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పౌర సన్నద్ధతను సమీక్షించేందుకు 'ఆపరేషన్ అభ్యాస్' పేరిట మే 7వ తేదీన దేశవ్యాప్తంగా ఒక మాక్ డ్రిల్‌ను నిర్వహించారు. అదే రోజున, భారత సైనిక దళాలు 'ఆపరేషన్ సిందూర్'ను కూడా చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్ భూభాగంపై, పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలు, సైనిక స్థావరాలపై భారత దళాలు దాడులు చేసి వాటిని ధ్వంసం చేశాయి.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజి తరువాయి)

తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్–1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్–1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్–1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు.

ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు–.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు–న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# ఏపీ, తెలంగాణ రెండు సమానమే...

(మొదటి పేజి తరువాయి)

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసి, సైబరాబాద్‌ను సృష్టించింది టీడీపీయేనని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు రెండూ తనకు సమానమేనని చంద్రబాబు అన్నారు. 47 ఏళ్లుగా ఆదరించిన ఆంధ్రప్రదేశ్ రుణం తీర్చుకోవాలనే రాత్రింబవళ్లు శ్రమిస్తున్నానని, రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీరందించి రైతుల రుణం తీర్చుకోవడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిని ప్రజారాజధానిగా నిర్మించేందుకు ప్రాజెక్టులను పట్టాలెక్కించామని, తన హైకమాండ్ అయిన కార్యకర్తలు, ప్రజల ఆశీస్సులతో ఒక్కొక్కటిగా అన్నీ సాధిస్తామని చెబుతూ చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

**శాంతిభద్రతల పరిరక్షణ %-% గంజాయిపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు ప్రజల ఆస్తులకు రక్షణ కరువైందని, గంజాయి, డ్రగ్స్ వంటివి విచ్చలవిడిగా రాజ్యమేలాయని ఆరోపించారు. "వైసీపీ హయాంలో ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఒక కుటీర పరిశ్రమగా మారింది. గత ప్రభుత్వ అధినేతే తన బాబాయ్‌ను హత్య చేయించి, ఆ నిందను నాపై మోపే ప్రయత్నం చేశారు," అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నక్సలిజం, ఫ్యాక్షనిజం, రౌడీయిజాన్ని రూపుమాపిన ఘనత టీడీపీదేనని గుర్తుచేశారు.

"శాంతిభద్రతల విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా సరే, కఠినంగా శిక్షిస్తాం, చండశాసనుడిలా వ్యవహరిస్తా" అని హెచ్చరించారు.

**రాయలసీమ సస్యశ్యామలం %-% జలవనరుల అభివృద్ధి**

రాయలసీమను కరవు సీమగా, ఎడారి సీమగా మారనీయబోమని చంద్రబాబు హామీ ఇచ్చారు. తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు నగరి వంటి ప్రాజెక్టులకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని, తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వాటిని మరింత ముందుకు తీసుకెళ్లానని తెలిపారు. ఉద్యాన పంటలతో అనంతపురం జిల్లా నేడు ఆర్థికంగా ముందంజలో ఉండటానికి టీడీపీ ప్రభుత్వ కృషే



కారణమన్నారు. ఈ ఏడాది రాయలసీమ నీటి ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.3,800 కోట్లు కేటాయించామని, పోలవరం తర్వాత అత్యధిక నిధులు ఖర్చు చేస్తున్న ప్రాజెక్టు హంద్రీనీవానే అని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టును కూడా ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు.

తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ–డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్దతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని–కై–న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు..రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు– ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు–మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

## యువగళం పై పుస్తకం

మలుపుతిప్పింది. 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు– 3,132 కి.మీ మేర జైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైకాపా ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు.. యువనేత లోకేశ్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

# ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**




**కర్నూలు ప్రతినిధి మే 28-(రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ.శ్రే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**-డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వీసీ డా.చంద్రశేఖర్**




**విజయవాడ :: ప్రతినిధి మే 28:(రిపబ్లిక్ న్యూస్)**
ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఔన్నత్యాన్ని శిఖరాగ్రానికి చేర్చడంలో దివంగత నందమూరి తారక రామారావు పోషించిన పాత్ర అమోఘమని డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా.చంద్రశేఖర్ కొనియాడారు. స్వర్గీయ ఎన్టీరామారావు 102 వ జయంతి సందర్భంగా విజయవాడలోని యూనివర్సిటీ ఆవరణలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఎన్ని తరాలు గడిచినా మరిచిపోలేమని ఆయన అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగ అభివృద్ధికి ఎన్టీఆర్ పునాది వేశారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ మానస పుత్రికగా డా. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైద్య విద్యలో అగ్రగామిగా నిలిచిందని డా. చంద్రశేఖర్ అన్నారు. మహనీయుడు, దివంగత నేత నందమూరి తారక రామారావు ఎందరికో ఆదర్శంగా.. స్ఫూర్తిదాయకంగా నిలిచారని ఈ సందర్భంగా వీసీ డా. చంద్ర శేఖర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

**ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్.**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 28):**తెలుగు ప్రజల కోసం పాలనాపరంగా పలు సామాజిక సంస్కరణలు, అమలు చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ చలనచిత్ర నటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ చిత్రపటానికి కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్.మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సేవలందించడంతో పాటు చలనచిత్రాల్లో, నిజజీవితంలోనూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచ వేదికపై చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు.ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ం

## ఏదో ఒకరోజు చంద్రబాబును లోకేశ్ గద్దె దించుతారు: పేర్నినాని




వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్నినాని సీఎం చంద్రబాబును ఉద్దేశించి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏదో ఒకరోజు చంద్రబాబును ఆయన కుమారుడు, మంత్రి లోకేశ్ గద్దె దించడం ఖాయమని అన్నారు. శిశుపాలుడి పాపాలు పెరిగినట్టు లెక్కకు మించి పాపాలు చేస్తున్నారని అన్నారు. చక్రవడ్డీతో సహా ఆ పాపాలకు పర్యవసానం దారుణాతి దారుణంగా అనుభవిస్తారని తెలిపారు. ఎన్టీఆర్‌ను చంద్రబాబు వెన్నుపోటు పొడిచారని, కాంగ్రెస్ నుంచి పెద్దాయన కాళ్ల వద్దకు చేరిన పెద్ద కోవర్టు అని విమర్శించారు. చంద్రబాబు చేసిన పాపాలు ఊరికే పోవని, ఆ పాపాల వల్లనే పై నుంచి ఎన్టీఆర్ లోకేశ్‌తో బాబు కాళ్లు లాగిస్తున్నారని అన్నారు. రేపో మాపో సీఎం కుర్చీలోంచి కూడా లాగేసే రోజు వస్తుందని తెలిపారు. టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగానే పల్నాడులో జంట హత్యలు జరిగాయని పేర్నినాని చెప్పారు. కేసులో దుర్మార్గంగా పిన్నెల్లి సోదరులను ఇరికించారని దుయ్యబట్టారు. టీడీపీ వాళ్లు చంపుకుని వైసీపీ నేతలపై కేసులు పెడుతున్నారని ఆయన మండిపడ్డారు.

# రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలి

**పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**




**కర్నూలు ప్రతినిధి మే 28 (రిపబ్లిక్ న్యూస్)**
కర్నూలు, జిల్లాలో రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి,వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు, రైతు పండించిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు, ఎస్?ఏపీ (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలని జిపిఐ కంపెని ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఐటిసి, జిపిఐ, విఎస్టి , Alliance, PTP Ltd,కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు.ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

### ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి

## నివాళులర్పించిన ఐవి ఉగ్రసేనారెడ్డి





**అవుకు మే 29 రిపబ్లిక్ న్యూస్**
అవుకు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో %=డదీ% మినిస్టర్ బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని ప్రవేశపెట్టి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ నాయక్, దంతెల రమణ, ఇంకా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

### ఇంటి స్థలాల కోసం జూన్ 2 న సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త

## ఆందోళనలు జయప్రదం చేయండి: సీపీఐ




**కర్నూలు ప్రతినిధి మే 28 (రిపబ్లిక్ న్యూస్)**పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి 5 లక్షలు మంజూరుచేయాలని కోరుతూ జూన్ 2 తేదీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపు నిచ్చారు. బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఆందోళనకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, రైతులకు పెట్టుబడుల క్రింద ఇస్తామన్న 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖతాలో జమచేయాలన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జూన్ 2 తేదీ ఎమ్మార్వో కార్యాలయాల ముందు జరిగే ఆందోళనలో అధిక సంఖ్యలో ప్రజలు , సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు దంభోళం శ్రీనివాసరావుమహేష్ నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, సోమన్న, నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ తదితరులు పాల్గొన్నారు.

# వికసిత కృషి సంకల్ప్ అభియాన్

**-సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ జి ధనలక్ష్మి**



**బనగానపల్లె మే 28 రిపబ్లిక్ న్యూస్**
వికసిత కృషి సంకల్ప్( వికేఎస్పి) వ్యవసాయ దిగుబడిని పెంచడానికి, శాస్త్రవేత్తలు మరియు రైతులను అనుసంధానించే లక్ష్యంతో మే 29 నుండి జూన్ 12 వరకు 15 రోజుల పాటు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ జి ధనలక్ష్మి పేర్కొన్నారు.భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారత వ్యవసాయ పరిశోదన మండలి (ఐ సి ఏ ఆర్) సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యవసాయ మరియు ఇతర విభాగాల మద్దతుతో యగంటిపల్లె కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) క్షేత్ర స్థాయిలో అమలు చేస్తోంది. కెవికె సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డాక్టర్ ధనలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 2025 ఖరీఫ్ సన్నాహక వ్యవసాయ ప్రణాళికను వివరిస్తూ, కేంద్ర వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.ఇందులో కె వి కె బృందం, భారత చిరుదాన్య పరిశోదన సంస్థ హైదరబాద్, శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు కలిసి, జిల్లాలోని 135 గ్రామల్లో అన్నీ మండలాల్లో పర్యటించనున్నారు.ఈ కార్యక్రమంలో పంటల యజమాన్యం, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, సెంద్రీయ వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, పశు పోషణ మరియు ఇతర సంబంధిత అంశాలపై అవగాహన కల్పిస్తూ రైతులతో నేరుగా సంభాషిస్తారు. అలాగే ఎంపిక చేసిన గ్రామాలలో క్రేన్ ఆధారిత స్ప్రేయింగ్ ప్రదర్శనలు నిర్వహించబడతాయి. వ్యవసాయ రంగంలో సాంకేతిక పురోగతిపై రైతులకు స్పష్టమైన అవగాహన కల్పించడం ఈ ప్రదర్శనల లక్ష్యం..ఈ కార్యక్రమ సందర్భంగా, శాస్త్రవేత్తలు రైతుల పొలాలను సందర్శించి, పంటలను పరిశీలిస్తారు. పురుగు తెగుల్లా యాజమాన్య పద్ధతులు వివరిస్తారు మరియు రైతులు ఎదుర్కొంటున్న కొత్త సవాళ్లను పరిష్కరించడానికి పరిశోధన కార్యకలాపాల ప్రణాళికలు సైతం చేస్తారు. రైతులందరూ చురుకుగా పాల్గొనాలని. వ్యవసాయాన్ని మెరుగుపరచడానికి ఈ కార్యక్రమాన్ని పూర్తిగా ఉపయోగించుకోవాలని డాక్టర్ ధనలక్ష్మి ఆకాంక్షించారు.

## సినిమా థియేటర్లలో రెవెన్యూ అధికారులు తనిఖీలు




**బనగానపల్లె, మే 28 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు బనగానపల్లె పట్టణంలోని శివరాం థియేటర్లలో తాసిల్దార్ నారాయణరెడ్డి తనిఖీలు నిర్వహిస్తున్నారు.సినిమా థియేటర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని, థియేటర్లలో ఆహార నాణ్యత, ధరల నియంత్రణ, టికెట్ ధరలు, తినుబండారాల విక్రయం, థియేటర్ ఫిట్నెస్, ఫైర్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యజమాని ఇంటి ముందు మృతదేహంతో ఆందోళన




**కొలిమిగుండ్ల మే 28 రిపబ్లిక్ న్యూస్**
కొలిమిగుండ్ల మండలం పెట్నీ కోట గ్రామంలో కుప్పల పెద్ద కొండయ్య నాపరాజు గనిలో కోత మిషన్ కు కరెంటు సప్లై రాలేదని యజమాని చెప్పడంతో బోయ నాగేశ్వరావు (40) వ్యక్తి ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లడంతో కరెంట్ షాక్ తగిలి తీవ్ర గాయాలతో ఓ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.తమకు న్యాయం చేయాలని మృతదేహంతో గని యజమాని ఇంటి ముందు కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. పోలీసుల జోక్యంతో వివాదం సద్దుమణిగినట్లు స్థానికులు తెలిపారు.

### మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ గారి 104వ జయంతిని ఘనంగా నిర్వహించిన ఎన్.రఘునాథ్ రెడ్డి



**మంత్రాలయం మే29(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కార్యాలయంలో ఈరోజు ఇంచార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు వారి సోదరులు మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి నందమూరి తారక్ రామారావు జయంతిని పురస్కరించుకొని మంత్రాలయం మండల నాయకులు,కార్యకర్తల మధ్యన అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి జోహార్ ఎన్టీఆర్, ఎన్టీఆర్ అమర్ హై అంటూ నినాదలు చేసారు. అనంతరం ఎన్.రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత నందమూరి తారక రామారావు అసాధారణ జీవితం అని ఆయన దూరదృష్టి కలిగిన నాయకత్వం,కళాత్మక ప్రతిభ, తెలుగు ప్రజల పట్ల నిబద్ధత, ఆంధ్రప్రదేశ్ పై చెరిగిపోని ముద్ర వేశారని మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలం బాషా,బీమా రెడ్డి, కేశయ్య, రాఘప్ప, ఉరుకుంద మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్డిటి ఏడి సరస్వతి




**మంత్రాలయం మే29(రిపబ్లిక్ న్యూస్):-**మంత్రాలయం మండలం రాంపురంలోని ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి స్వగృహం నందు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) ఏడి సరస్వతి కోసిగి మండల ఎటియల్ క్రిష్ణయ్య బుధవారం నాడు ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మాట్లాడుతూ,ఆర్డిటి సంస్థ ద్వారా అందించే సేవా కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని,ఆర్డిటి సంస్థ ద్వారా తమ ప్రాంత అభివృద్ధికి అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్డిటి సంస్థ సిబ్బంది,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ పేద విద్యార్థుల బువ్వ కంటే జైలు ఖైదీలు తింటే నయమా...?

**ప్రైవేట్ స్కూల్లో 25% సీట్లు పేదలకు కేటాయించాలి - దరఖాస్తు తేదీని జూన్ 12 వరకు పొడిగించాలి**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ మహానాడులో తీర్మానం చేయాలి -బహుజన సేన డిమాండ్**

**కుప్పం 28,మే (రిపబ్లిక్ న్యూస్)**
స్థానిక కుప్పం పట్టణంలో పార్కు నందు బహుజన సేన కేంద్ర%ఉ%జిల్లా కమిటీ మరియు మండల నాయకులు కార్యకర్తలు రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని , మరియు ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం-2009 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

**సాధారణ ప్రభుత్వ హాస్టల్స్**
ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు రోజుకి ఒక విద్యార్థికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ,46/- నెలకు రూ,1400 /- ఇంటర్ నుండి పీజి వరకు ఒక విద్యార్థికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ,53 /-నెలకు రూ,1600/-

**కస్తూరిబా-మోడల్ స్కూల్స్**
ఐదు తరగతి నుండి 8వ తరగతి వరకు రోజుకి ఒక విద్యార్థికి మూడు పుత్రుల భోజనం ఖర్చు రూ,53/- నెలకు రూ ,1600 9వ తరగతి నుండి ఇంటర్ వరకు రోజుకి ఒక విద్యార్థికి




మూడు పూటల భోజనం ఖర్చు రూ ,53/- నెలకు రూ, 1600/-

**సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల**
5వ తరగతి నుండి 10 వ తరగతి వరకు రోజుకి ఒక్క విద్యార్థికి మూడు పూటలా భోజనం ఖర్చు రూ ,46 /- ( నెలకు రూ,1400 /-)

ఇంటర్ మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం వరకు రోజుకి ఒక విద్యార్థికి మూడు పూటల భోజనం ఖర్చురూ,53/- నెలకు రూ,1600/-ం

**సబ్ జైల్ మరియు సెంట్రల్ జైలు**
రోజుకు ఒక ఖైదీకి మూడుపూటలా భోజనం ఖర్చు 225/- నెలకు ఒక్కో ఖైదీ భోజనం ఖర్చు 6750/-
ఎస్సీ,ఎస్టీ,బీసీ విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలి, కాస్మోటిక్ చార్జీలు తక్షణమే పెంచాలి అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బాలురుకు కళాశాల హాస్టల్ భవనాలు అన్ని వసులతో నిర్మించి,విద్యార్థుల యొక్క విద్య భవిష్యత్తును కాపాడాలి.ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప, జిల్లా అధ్యక్షులు సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ ,శాంతిపురం మండల అధ్యక్షుడు తిప్పన్న, మరియు రమణ మురళి తదితరులు పాల్గొన్నారు

# వైసిపి మండల ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా ఏసురత్నం.



**వెలుగోడు మే 28 రిపబ్లిక్ న్యూస్** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వెలుగోడు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కమిటీ అధ్యక్షునిగా దాసరి ఏసురత్నం నీ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో అధిష్టానం ఎన్నిక చేసి ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా యేసు రత్నం మాట్లాడుతూ తనను మండల ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఎన్నిక చేసినందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, నా ఎన్నికకు సహాయ సహకారాలు అందించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి, నియోజకవర్గ సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను ఎన్నుకున్నందుకు ,పార్టీ కార్యక్రమాల ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తా అన్నారు. పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలలోకి తీసుకొని వెళ్తాను అన్నారు. ఎస్సీ కమ్యూనిటీ అభివృద్ధి కోసం పెద్దల సహాయ సహకారాలతో ముందుకు వెళ్తానన్నారు .అదేవిధంగా వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జయపాల్ కు, ఎంపీపీ లాలం రమేష్ కు మండల ఉపాధ్యక్షులు చికెన్ బాబు, శంకర్ నాయకులకు ఎంపిటిసి సభ్యులకు వార్డు సభ్యులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, దేశం తిరుపం రెడ్డి, వంగాల నాగేశ్వర్ రెడ్డి ఇలియాస్ ఖాన్ కాసారపు రామ్మోహన్ రెడ్డి లకు. ఎస్సీ సోదరులకు, సోదరీమణులకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...

**ఎంపీపీ రామాంజినమ్మ ఎంపీపీను ఘనంగా సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు.**

**- మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం. - ప్రశాంతంగా ముగిసిన మండల సర్వసభ్య సమావేశం.**

**తుగ్గలి బీబీ ప్రతినిధి మే 28 (రిపబ్లిక్ న్యూస్)**
మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తుగ్గలి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రామాంజనమ్మ తెలియజేశారు.బుధవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు అధికారుల,ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు రామాంజినమ్మ అధ్యక్షతన మొదటిసారి మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు తమ నివేదికలను సభాముఖంగా వివరించారు. అదేవిధంగా గత మూడు నెలల్లో నిర్వహించనున్న ప్రభుత్వ కార్యకలాపాలు గురించి వారు వివరించారు.మొదటగా మండల సర్వసభ్య సమావేశంలో యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభించారు.అనంతరం మండల అధ్యక్షురాలు






రామాంజినమ్మ కు మరియు మండల అధ్యక్షుల గౌరవ సలహాదారులు హనుమంతులకు మండల పంచాయతీ కార్యదర్శులు శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అనంతరం మండల అధ్యక్షురాలు రామాంజనమ్మ మాట్లాడుతూ మండల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె తెలియజేశారు.అధికారులందరూ పార్టీలకతీతంగా ప్రజలకు సేవలందించాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్,ఈఓఆర్డి శ్రీహరి,ఆర్ఐ వెంకటరాముడు,జూనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం,సిడిపిఓ లలిత,ఏపీఓ హేమ సుందర్, ఏపీఎం రాధాకృష్ణ,ఏవో పవన్ కుమార్,పశువైద్యాధికారిని ప్రణీత, ఆయుర్వేద డాక్టర్ అమర్నాథ్,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు,ఎంపీటీసీలు,సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గోపాలస్వామి ప్రతిష్ట మహోత్సవం.

**వెలుగోడు మే 28 రిపబ్లిక్ న్యూస్**
వెలుగోడు మండల గుంతకందాల గ్రామంలో బుధవారము శ్రీ గోపాల స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమము అంగరంగ వైభవంగా జరిగింది. గోపాలస్వామి విగ్రహము గరుత్మంతుడు వినాయక స్వామి విగ్రహాలతో పాటు మిగతా విగ్రహాలను వేద పండితులు మంచోచారాల మధ్య ప్రతిష్టను నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా నంద్యాల బ్లడ్ బ్యాంక్ కమిటీ అచ్చు ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని నంద్యాల టూ టౌన్ ఎస్ఐ హరిప్రసాద్, బి. సి. సంక్షేమ సంఘము నాయకులు కుమ్మరి ప్రసాద్ , రాష్ట్ర కార్యదర్శి రఘు రాముడు యాదవ్, శ్రీనివాస కుమార్ సందర్శించి , దాతలకు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. వెలుగోడు ఎంపిపి లాలం రమేష్, అబ్దుల్లాపురం కృష్ణా రెడ్డి , నంద్యాల యాదవ సంఘము నాయకులు పృధ్విరాజ్ , చంద్ర స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నంద్యాలకు చెందిన డాన్స్ మాస్టర్ మానస, టీచర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శిష్యురాళ్లు క్లాసికల్ పాటలకు నృత్యం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గ్రామ కమిటీ నాయకులు గాండ్ల శివన్న, వెంకటరమణ, పాపన్న, శ్రీనివాసులు, గురుమూర్తి యాదవ్, సుబ్బారాయుడు యాదవ్,నారాయణ యాదవ్ పాల్గొన్నారు.



# వెలుగోడు లో ఘనంగా ఎన్టీఆర్ జయంతిని వేడుకలు .

**ఎన్టీఆర్ కు భారతరత్న ప్రధానం చేయాలి. -సీమరైతులఆకలిదప్పులుతీర్చినమహానీయుడు.**



**వెలుగోడు మే 28 రిపబ్లిక్ న్యూస్**తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు టిడిపి మండల ప్రెసిడెంట్ ముల్లా అబ్దుల్ కలాం పట్టణ అధ్యక్షుడు మోమిన్ అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో బుధవారం నాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కాలేజీ దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ చిత్రపటానికి, ఎన్టీఆర్ వీరాభిమాని సీట్ల శీను వర్క్ షాప్ లో ఎన్టీఆర్ చిత్రపటానికి మండల టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా తెదేపా మండల అధ్యక్షులు ముల్లా కలాం, సీనియర్ టిడిపి నాయకులు అమీర్ హంజ, టౌన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, మండ్ల శంకర్ రెడ్డి , రామానాయుడు లు మాట్లాడుతూ తెలుగు గంగా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టి రాయలసీమ ప్రజల, రైతుల ఆకలి దప్పులు తీర్చిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగు ప్రజలను రాజకీయ చైతన్యవంతులుగా చేసిన ఘనత కూడా ఆయనదే అన్నారు . పరిపాలన సౌలభ్యం కోసం మండల వ్యవస్థ తీసుకొచ్చి ప్రభుత్వ సేవలు ప్రజలకు చేరువ చేసినది ఎన్టీఆర్ అన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాల పంపిణీ, గృహ నిర్మాణాల పథకాలు తీసుకువచ్చి తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. అటువంటి మహనీయునికి భారతరత్న ప్రధానం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మిఠాయిలు పంచుకొని, బానసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లాల కృష్ణుడు, హిదాయత్ అలీ ఖాన్, సయ్యద్ భాష, అంబాల రామకృష్ణారెడ్డి, మాధవరం సుధాకర్ రెడ్డి, సయ్యద్ భాష, హుస్సేన్, భూపాల్ చౌదరి, సంజీవరాయ ప్రసాద్, జె శ్రీనివాసులు, సాయి మెడికల్ రాము, జనార్ధన్ మజీద్ ఖాన్, కృష్ణారెడ్డి, తెలుగు రమణ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంత ఆడబిడ్డ కడప గడ్డలో జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు -అభిమానుల మధ్య వేడుక మహోత్సవం -మంత్రులు, ఎమ్మెల్యేల శుభాకాంక్షల వెల్లువ**

**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం రూరల్ 28 :**
అనంత ఆడబిడ్డ .. కడప గడ్డలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కడపలో మహానాడు వేదికగా జరుగుతున్న నేపథ్యంలో ఆమె రెండు రోజులుగా అక్కడే ఉంటున్నారు. బుధవారం ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు అభిమానుల మధ్యలో జరిగాయి. ఉదయం ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ కేక్ కట్ చేసి తల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పరిటాల అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యేలు సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊహించని స్థాయిలో అభిమానులు రావడంతో కాసేపు అదుపు చేయలేని పరిస్థితి అక్కడ వచ్చింది. ఎమ్మెల్యే సునీతను కలిసేందుకు పోటీ పడ్డారు. అనంతరం మహానాడు వేదిక పై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఎమ్మెల్యే సునీత సీఎం ఆశీస్సులు తీసుకున్నారు.



స్వీట్ తీసుకుని పరిటాల శ్రీరామ్ తల్లికి తినిపించారు. అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు కేకలు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలిశారు. ఆయన ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికగానే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, టీడీపీ అధ్యక్షులు పల్లా, రాష్ట్ర మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆనం, భరత్, అచ్చన్నాయుడు ఎమ్మెల్యేలు



నాయకులు కలిసి ఎమ్మెల్యే సునీతకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంత మంది అభిమానుల మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇంత పెద్ద అభిమాన కుటుంబాన్ని నాకు అందించిన తన భర్త పరిటాల రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇంత అభిమానం తన బిడ్డ శ్రీరామ్ పై చూపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె మహానాడు వేదికగా అభిమానులతో పంచుకున్నారు.

# "బౌద్ధుల సమస్యలపై స్పెషల్ చీఫ్ సెక్రటరీతో సమావేశం"

**: భారతీయ బౌద్ధ మహాసభ - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ.**

**ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి, 27మే 2025 ( రిపబ్లిక్ న్యూస్ ):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బౌద్ధుల ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంబంధించి భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బేతాళ సుదర్శనం గారు, ఈ రోజు (27-05-2025) సచివాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గారిని కలుసుకొని సమావేశమయ్యారు.



**ఈ సమావేశంలో ముఖ్యంగా చర్చించబడిన అంశాలు:**

1. రాష్ట్రంలోని బౌద్ధులకు ప్రత్యేకంగా స్మశానవాటికలు ఏర్పాటు చేయాల్సిన అవసరం, ముఖ్యంగా డాక్టర్ అంబేద్కర్ మార్గంలో బౌద్ధులను అంత్యక్రియలు నిర్వహించుకునే అవకాశం కల్పించాల్సిన అంశం.
2. ప్రతి జిల్లాలో కనీసం ఒక్క బౌద్ధ విహారం నిర్మించి అందులో బౌద్ధ గ్రంథాలయం, కళారూపాలు అభ్యసించేందుకు కేంద్రాలు, విపస్సన ధ్యాన కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి.
3. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ భవనాల్లో బౌద్ధ సంఘాల సమావేశాలు, స్టడీ సర్కిల్స్ నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని, దీని కోసం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా మార్గదర్శకాలు జారీ చేయాలని అభ్యర్థన.
4. గత దశాబ్దకాలంగా ఆగిపోయిన బౌద్ధ మహాసభల నిర్వహణను మళ్ళీ పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిధులు కేటాయించి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన భారతీయ బౌద్ధ మహాసభకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి.
5. బుద్ధ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర సెలవు దినముగా ప్రకటించాలని కోరడమైనది.

ఈ సమావేశానికి సంబంధించి అధికారుల స్పందన సానుకూలంగా ఉండగా, సముచిత ప్రతిస్పందన కోసం సంబంధిత శాఖలకు నివేదికలు పంపిస్తామని హామీ ఇచ్చారు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి

**తహసిల్దార్ లు క్షేత్రస్థాయికి వెళ్లలేదు - విధులలో గూగుల్ మ్యాప్ ఆధారాలు.ముఖ్యం**

**-వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ వినోద్ కుమార్**







**రిపబ్లిక్ న్యూస్, అనంతపురం కలెక్టరేట్ మే 28 :**
జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రగతి పనులకు భూ సేకరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రెవెన్యూ సెక్టార్, రీసర్వే, తదితర అంశాలపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, నియోజకవర్గ, మండల సర్వేయర్లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రగతి పనులకు ప్రాధాన్యత ప్రకారం భూకేటాయింపు, భూ సేకరణ చేయాలన్నారు. ఎనర్జీ శాఖ పరిధిలో చేపడుతున్న ప్రాజెక్టులు, రెనెవబుల్ ఎనర్జీ ప్రాజెక్టు, ఇతర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. పలు భవనాల నిర్మాణం కోసం భూబదలాయింపు వేగంగా పూర్తి చేయాలన్నారు. రీసర్వేకి సంబంధించి మండల సర్వేయర్, విలేజ్ సర్వేయర్లను పూర్తిగా ఉపయోగించుకోవాలని, మండల తహసీల్దారులు వారితో పనిచేయించాలని, రీసర్వేలో మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) అర్జీలను సంబంధిత మండల తహసీల్దారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కరించాలన్నారు. గతవారం 19 మంది తహసిల్దార్ లు క్షేత్రస్థాయికి వెళ్లలేదని, గూగుల్ మ్యాపింగ్ లో వివరాలు ఉన్నాయని, ఈ విషయమై గోప్యంగా పరిశీలిస్తున్నామని ప్రతి ఒక్కరు క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. క్షేత్రస్థాయికి వెళ్లినట్లు ఆధారాలు కావాలని, పిజిఆర్ఎస్ అర్జీని ఎంపిక చేసుకుని వెళ్లి పరిశీలించాలని, ఇందుకు సంబంధించి ఫోటోలు అందించాలన్నారు. సర్వే ఏడి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ , మండల సర్వేయర్లు గ్రామాలకు వెళ్లి పీజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించి అందుకు సంబంధించిన ఆధారాలు అందించాలన్నారు. తాను సంబంధిత కార్యాలయాలకు వస్తానని, పిజిఆర్ఎస్ అర్జీలను పరిశీలించేందుకు క్షేత్రస్థాయికి వస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలే ముందు అని చెప్పారని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీకి సంబంధించి ఎఫ్ లైన్ పిటిషన్ నోటీసు ఇచ్చారా, గ్రామస్థాయికి వెళ్లి తనిఖీ చేశారా అనేది ముఖ్యమన్నారు. నోటీస్ ఇవ్వడం, క్షేత్రస్థాయి పరిశీలన చేయడం, ప్రవర్తన అత్యంత ప్రధానమైనదన్నారు. క్షేత్రస్థాయికి వచ్చి తాము చెప్పినట్టు జరుగుతోందా అనేది తనిఖీ చేసి ఏం చర్యలు తీసుకుంటున్నారో చూస్తామని, అక్కడికి సంబంధిత అధికారిని కూడా పిలిపిస్తామని, పూర్తిగా అధికారులు పనిచేయాలన్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కి సంబంధించి పెండింగ్ గ్రీవెన్స్ ని పరిష్కరించాలని ఆదేశించారు. గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. రీ సర్వే పనులను వేగవంతం చేయాలని, నాణ్యతగా, సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, పీజిఆర్ఎస్ తహసిల్దార్ వాణిశ్రీ, తహసీల్దార్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆదికరులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# పేదల కోసమే జనరిక్ దుకాణాలు

**కాకినాడ ప్రతినిధి మే 28 (రిపబ్లిక్ న్యూస్)**



ఆరోగ్యం కోసమే ప్రభుత్వం జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసిందని ఫార్మసిస్ట్ శ్రీవాణి పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పేదలు, మధ్యతరగతి వారి సంపాదనంతా వైద్యానికి ఖర్చు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పేదలకు అతి తక్కువ ధరలకు మందులను జనరిక్ దుకాణాల ద్వారా అందిస్తుందని అన్నారు. ప్రైవేటు దుకాణాల మందులకు జనరిక్ మందులకు నాణ్యతలో ఎటువంటి తేడా ఉండదని అన్నారు. జనరిక్ మందులను అందరూ ఉపయోగించుకోవాలని సూచించారు .అనంతరం బీపీ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, డాక్టర్ దాసరి శ్రీధర్, న్యాయవాది యనముల రామం, సూర్యనారాయణ, ఎం. సుబ్బారావు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సముద్రంలో గల్లంతైన యువకుల కుటుంబాలు ధైర్యం చెప్పిన ఎం.పి. ఉదయ్ శ్రీనివాస్





కాకినాడ జిల్లా ప్రతినిధిమే 28, (రిపబ్లిక్ న్యూస్ ) ముమ్మిడివరం మండలం, కమినిలంక వద్ద గోదావరి తీరంలో ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డ కరప మండలం, గురజనాపల్లి గ్రామానికి చెందిన తాతపూడి నితీష్ కుమార్, కాకినాడ జగన్నాధపురం, గోలిపేటకు చెందిన క్రాంతి కుమార్, అభిషేక్ కుటుంబ సభ్యులను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే శ్రీ పంతం నానాజీ గారితో కలిసి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన కాకినాడ ఎంపీ శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

# పాములపాడులో నేడే సిపిఎం పార్టీ నెమలి వెంకటరెడ్డి భవనం ప్రారంభం

**ప్రారంభోత్సవానికి అన్ని వసతులతో ముస్తాబైన సిపిఎం పార్టీ భవనం**

**పాములపాడు మే 28 రిపబ్లిక్ న్యూస్:-**







మండల కేంద్రమైన పాములపాడు లో నేడు జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం) నెమలి వెంకటరెడ్డి భవన్ మరియు బత్తిన.సుదర్శనం అండ్ బ్రదర్స్ మీటింగ్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బి.రామేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి డి.స్వామన్న, మండల నాయకులు టి.వెంకటేశ్వరరావు లు ఆహ్వానం పలికారు. సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు బి.రామేశ్వరావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల కాలంలో సిపిఎం పార్టీ అనేక పోరాటాలు ప్రజా ఉద్యమాలు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజల సహకారంతో ముందుకు కొనసాగుతుందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉద్యోగుల, సమాజంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై ప్రజలలో చైతన్యం కలిగించి ఆందోళనల ద్వారా పోరాటాల ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి-డి.స్వామన్న, మండల నాయకుడు టి.వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి%ది% మాజీ ఎంపీ- పీ. మధు, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు %ది% కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఏ.గఫూర్, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర వర్గ సభ్యులు కే.ప్రభాకర్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఏ.రాజశేఖర్ హాజరవుతున్నారన్నారు. కాబట్టి సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమానికి తరలివచ్చి జయ ప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు టి.వెంకటేశ్వరరావు, బాలయ్య, ఎస్సార్.రమణ, రామకృష్ణ, ఏసేపు, పాల్గొన్నారు.

# కుప్పంలో పెట్రోల్ డీజిల్ రేట్ల వ్యత్యాసాన్ని చూపిన వైసీపీ నేత భూమునఅభినయ్

**కుప్పం 28,మే(రిపబ్లిక్ న్యూస్)**



అధికారంలోకి రాగానే పెట్రోల్ డీజిల్ రేట్లు తగ్గిస్తామని గొప్పలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత కనీసం ఒక్క రూపాయి కూడా తగ్గించలేని పరిస్థితి,మరి ఈ 12 నెలల్లో మీరు అధికారంలోకి వచ్చి ఏం చేశారు,ఏం మారిందని ప్రశ్నించారు. కుప్పం సాక్షిగా ఇదిగో పెట్రోల్ పై మీరు చేసిన మోసమని విమర్శించారు.

# కనిపించడం లేదు






కుప్పం 28,మే(రిపబ్లిక్ న్యూస్)
చిత్తూరు ప్రశాంత్ నగర్ నుండి వీకోట కు బ్రతుకుతెరువు కోసం ఇద్దరు యువకులు వచ్చి పది రోజులు కావచ్చునా వీరి ఆచూకీ తెలియడం లేదు 1. మాదేశ్ తండ్రి పేరు శేఖర్
2, లియామత్ తల్లి పేరు హసీనా,తండ్రి పేరు ఖాదర్ బాషా
వీరి ఆచూకీ తెలిసినవారు కింది నెంబర్లకు సంప్రదించగలరు.97059890388792112504.

# స్వర్గీయ నందమూరి తారక రామారావు 102 వ జయంతి

**కాకినాడ ప్రతినిధిమే 28,( రిపబ్లిక్ న్యూస్ )**



కాకినాడ రూరల్ మండల కేంద్రమైన కరప గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా బుధవారం కరప మండల ప్రజా పరిషత్ కార్యాలయము, కార్యాలయం ప్రాంగణం వద్ద ఉన్న తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి ఎమ్. అనుపమ, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సలాది వెంకట నివాసరావు, పరిపాలన అధికారి జి.బి.ఎల్ నరసింహం, మరియు మండల పరిషత్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు..

# జయంతి సందర్భంగా నందమూరి తారక రామారావు కి ఘన నివాళి

**కాకినాడ ప్రతినిధి మే 28,( రిపబ్లిక్ న్యూస్)**



తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు, ప్రఖ్యాత రాజకీయ నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్‌టీఆర్) గారి జయంతి ని పురస్కరించుకుని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎం.ఎస్.ఎన్. క్యాంపస్, కాకినాడలో ఘనంగా నివాళుల కార్యక్రమం జరిగింది. ఆయన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్. ప్రశాంతి శ్రీ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ, "ఈ యొక్క ఎం ఎస్ ఎన్ విద్యా సంస్థ ను ప్రారంభం చేసిన ఘనత శ్రీ ఎన్‌టీఆర్ గారిదే. ఆయన ఆశయాలు, ప్రజాప్రేమ ఈ పీఠానికి ప్రేరణ. విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యారంగ అభివృద్ధికి బీజం వేసిన నేత ఆయన" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. పోచయ్య, డాక్టర్ మధుకుమార్, డాక్టర్ గోపీ, పి డి డాక్టర్ రామ్ గోపాల్, డాక్టర్ఎస్ట్రేరు రాణి , ఎస్టాబ్లిష్మెంట్ విభాగం శ్రీనివాస్ , కరీం, సురేంద్ర తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.వారు ఎన్‌టీఆర్ జీవితం, సేవలు, సినీ రాజకీయ ప్రస్థానం గురించి ప్రస్తావిస్తూ, ఆయన ఆశయాలు నేటి తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ యుగ పురుషుడు

**ఆయన ఆశయ సాధన టిడిపి లక్ష్యం -టిడిపి మండల అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి**

**బండి ఆత్మకూరు,మే 28,(రిపబ్లిక్ న్యూస్)**

ఒక కళాకారుడిగా, రాజకీయవేత్తగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ బండి ఆత్మకూరు మండలం నూతన అధ్యక్షులు ముమ్మడి నాగ కృష్ణారెడ్డి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఔన్నత్యాన్ని శిఖరాగ్రానికి చేర్చడంలో ఆయన చేసిన పోరాటం అమోఘమని కొనియాడారు. బుధవారం స్వర్గీయ ఎన్టీరామారావు 102 వ జయంతి వేడుకలు బండి ఆత్మకూరు మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు,కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఇందులో భాగంగా కృష్ణారెడ్డి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి బస్టాండ్ ఆవరణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీగా తరలివెళ్ళారు. అనంతరం దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కంచర్ల సురేష్ రెడ్డి పాల్గొనీ ప్రసంగించారు.తెలుగుజాతి కోసం ఎన్టీఆర్ చేసిన సేవలను ఎన్ని తరాలు గడిచినా మరువరానివన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యారంగ అభివృద్ధికి ఎన్టీఆర్ పునాది వేశారని ఆయన ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పనిచేస్తున్నారన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టిడిపి నాయకుల దృశ్యం

అలాగే శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి వారి బాటలోనే నడుస్తూ నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారని కొనియాడారు. వెలుగోడు లో తెలుగు గంగ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి ఆనాడు ఎన్టీఆర్ తీసుకున్న నిర్ణయమే ఈరోజు ఇక్కడి ప్రాంత ప్రజలు సస్య శ్యామలంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల మనోహర్ చౌదరి, అల్లే ఈశ్వర్ రెడ్డి, అల్లే చెన్నారెడ్డి, జాకీర్ ఖాన్, ఉమ్మడి నాగేంద్రారెడ్డి, చలమయ్య, వెంకటాపురం శ్రీనివాసులు, ఎర్రగుంట్ల జగన్ మోహన్ రెడ్డి, పరమటూరు సాయిబాబా రెడ్డి, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి,వివిధ గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు "శక్తి వాట్సప్ నెంబర్" 7993485111 పై విస్తృత అవగాహన

**శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ద్వారా విస్తృత ప్రయోజనాల గురించి అవగాహన కల్పిస్తున్న శక్తి టీం బృందాలు**

**రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని విస్తృత అవగాహన**

**నంద్యాల క్రైం, మే 28, (రిపబ్లిక్ న్యూస్):**





పట్టణ కేంద్రంలోని ముఖ్యమైన కూడళ్ళు, షాపింగ్ మాల్స్ లలో బుధవారం మహిళల భద్రతకు 7993485111 పభుత్వం వారు ఏర్పాటు చేసిన వాట్స్ యాప్ గురించి, శక్తి ఆప్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి, ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు, అత్యవసర సమయంలో ఉపయోగించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు, చిన్నారుల భద్రతకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ తీసుకొచ్చిన "శక్తి" యాప్ అత్యంత ప్రజాదరణ పొందిన సంగతి విదితమే. మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ "ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ వింగ్" శక్తి వాట్సప్ నెంబర్ 7993485111 అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు శక్తి వాట్సప్ నంబరు కాల్ (వీడియో, నార్మల్ కాల్), మేసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్స్ సత్వరమే స్పందించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. 24/7 ఈ నంబర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సాంకేతికత సహాయంతో మహిళలు, చిన్నారులపై జరిగే అఘాయిత్యాలకు చెక్ పెట్టడం జరుగుతుందని తెలిపారు. కావున నంద్యాల జిల్లాలోని ప్రతి ఒక్క మహిళ పభుత్వం వారు మహిళల భద్రతకు 7993485111 ఏర్పాటు చేసిన వాట్స్ యాప్ నెంబర్ కలిగి ఉండాలని, శక్తి యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ లో నుండి డౌన్లోడ్ చేసి సెల్ఫోన్ లలో నిక్షిప్తం చేసుకోవాలని తద్వారా ఆపద సమయంలో తక్షణ సహాయం కొరకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అనంతరం ఈ యాప్ ను ఏ విధంగా ఉపయోగించాలి అనేది వివరించడం జరిగింది. అనంతరం ప్రస్తుత సమాజంలో జరిగే నేరాలు అనగా బాల్య వివాహాలు, గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ , రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాలు రవాణాచేసిన, వినియోగించిన, అమ్మిన చట్ట ప్రకారం నేరంగా పరిగణించబడుతుందని కావున మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎవరైనా వాటిని వినియోగించిన సంబంధిత పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. సైబర్ నేరాల గురించి తెలియజేస్తూ సెల్ ఫోన్లలో తెలియని వ్యక్తుల నుండి వచ్చే అవాంఛిత సందేశాలు లింకులను క్లిక్ చేయకూడదని, మీ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరాలు ఎవరితోను షేర్ చేయరాదని ఎవరైనా ఫైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగుల బంగారు భవిష్యత్ కు బాటలు

**ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి -జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలి ంచిన ఎమ్మెల్యే**







**వికారాబాద్ జిల్లా 28 మే (రిపబ్లిక్ న్యూస్)**

నిరుద్యోగులకు బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవడానికి మెగా జాబ్ మేళా మంచి అవకాశం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. నేడు తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ నిర్వహించబడుతున్న జాబ్ మేళా ఏర్పాట్లను బుధవారం స్థానిక నాయకతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగులకు బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవడానికి మెగా జాబ్ మేళా మంచి అవకాశం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. నేడు తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ నిర్వహించబడుతున్న జాబ్ మేళా ఏర్పాట్లను బుధవారం స్థానిక నాయకతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. తాండూర్ నియోజకవర్గం నిరుద్యోగులకు జాబ్ మేళా సువర్ణ అవకాశమని అన్నారు. 52 కంపెనీలు13వేల మందికి జాబులను అందించేందుకు వస్తున్నాయని అన్నారు. అధికార ధ్రువీకరణతో ఈ కంపెనీలు రావడం జరుగుతుందని తెలిపారు. పదవ తరగతి నుంచి పై చదువులు చదివిన వారందరూ కూడా వచ్చిన కంపెనీలలో దరఖాస్తు చేసుకొని నైపుణ్యాన్ని ప్రదర్శించి ఉద్యోగానికి పొందువచ్చని అన్నారు. నిరుద్యోగుల బంగారు భవిష్యత్ కు ఈ జాబ్ మేళా బాటలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, సీనియర్ నాయకులు ఉత్తమ్ చంద్, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు హబీబ్ లాల, బంటు వేణుగోపాల్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:/2023/87888



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

**- లేనియెడల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్షలు - రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ**

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మే 28( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో బుధవారం బిసి సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్ లు కల్పిస్తూ జీవో జారీ చేసినాకే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ ల అంశాన్ని కేంద్రంపై నెట్టేసి, దాటవేసే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ జీవోను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయని యెడల వెయ్యి మంది బిసి నేతలతో కలిసి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష చేయడానికి సిద్ధమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ సీఎం న్యాయ నిపుణులు, బిసి సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి రిజర్వేషన్ల అమలు ప్రక్రియపై ముందుకెళ్లాలని కోరారు. పార్టీల పరంగా 42% రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటిస్తున్నారని, అలా కాకుండా చట్టపరంగా బిసి లకు వాటా



ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని క్రమంలోఈ అంశం పైన చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించి, ఈ అంశాన్ని రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది),



బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, బిసి సంక్షేమ సంఘం సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, బిసి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విలియంమూన్ ప్రీమియర్ లీగ్రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను

# ప్రారంభించిన తెలంగాణ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి

**క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందిస్తాం -తెలంగాణ చీఫ్ విప్ మ హేందర్ రెడ్డి**

**జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో టోర్నమెంట్**







**వికారాబాద్ జిల్లా, 28 మే (రిపబ్లిక్ న్యూస్)**

యువకులు క్రీడల్లో రాణించాలని, క్రీడాకారులకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందించి సహకరిస్తామని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరుకు చెందిన జీఎంకే బిల్డర్స్ అధినేత ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో విలియంమూన్ ప్రీమియర్ లీగ్ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ను విలేమున్ గ్రౌండ్ లో ఏర్పాటు చేశారు. ఈ టోర్నమెంట్ కు తెలంగాణ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.మహేందర్ రెడ్డి టాస్ వేసి క్రీడాకారులను ఉత్తేజ వచ్చేందుకు బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో తాండూరులో జాతీయ స్థాయి టోర్నమెంట్ లు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు.యువకుల నైపుణ్యం క్రీడాలో తెలుస్తుందని అందుకు క్రీడాకారులకు ఎప్పుడు తన సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణించి వారి పేరును జాతీయ అంతర్జాతీయ లో పేరు ప్రఖ్యాతలు సాధించే విధంగా ఆడాలని అన్నారు . అలాగే క్రికెట్ నిర్వాహకులు ముజీబ్ ఖాన్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్లో మహబూబ్ నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 40 చెట్లు పాల్గొంటున్నట్లుగా తెలిపారు. టోర్నమెంట్ లో విజేత, రన్నర్ జట్లకు ట్రోఫీ. నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయి ప్రీమియర్ లీగ్ టు అందరు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార సమన్వయ కర్త కరణం పురుషోత్తంరావు, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్, గడ్డలి రవీందర్, నిర్వహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వర్షాల దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. నకిలీ విత్తనాలు, నకిలీ లూజ్ విత్తనాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.**

**ఉట్నూర్ సబ్ డివిజన్ పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.**

**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ (మే 28):-**

జిల్లాలో గత నెలలో జరిగిన నేరాలపై మరియు గతంలో జరిగిన కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు గల సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ గారి అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉట్నూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, రానున్నది వర్షాకాలం ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్ నందు ఉండాలని సూచించారు. వాహనాలలో అత్యవసర సామాగ్రిని కలిగి ఉండాలని, వాగులు వంకలు బ్రిడ్జిలను దాటి ప్రవహిస్తున్నప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అదేవిధంగా రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందాలని ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూర్తి వివరాలను కలిగి ఉండి దుకాణ యజమాని వద్ద బిల్లు గ్రహించాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని ఏర్పాటు చేసిన చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసు




మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవశ్యకత పై వివరణ ఇవ్వాలి ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క నంబరు, సంబంధిత ఎస్సై సీఐ నెంబర్లను గోడలపై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. డాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. రానున్న లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మండలాల పరిధిలో గంజాయి సాగు వాడకం వర్తకం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి రికార్డు మైంటెనెన్స్, స్టేషన్ రైటర్స్, క్రైమ్ రైటర్స్ లలో మరింత నైపుణ్యం పెంపొందించే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. అమాయక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకునే వారిపై, అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పిండే వడ్డీ వ్యాపారస్తులపై, డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి మోసం చేసి స్థలాలను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేర సమీక్ష సమావేశంలో గత నెలలో జరిగిన మోసాలు నేరాలపై సిబ్బందిని అడిగి తెలుసుకుని కేసుల నమోదు, దర్యాప్తు, పరిశోధనపై సూచనలు చేశారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్బెలబుల్ వారింట్లోను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు రహీం పాషా, జి మొగిలి,బి రాజు, పండే రావు, గుణవంత్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఓటును సబ్ డివిజన్ ఎస్ఐలు, ఐటి కోర్, డి సి ఆర్ బి, కమ్యూనికేషన్, పిసిఆర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కులగణన లెక్కలను తెలియజేయాలి

**చలసాని వెంకట్ యాదవ్ బార్ కౌన్సిల్ మెంబర్ తెలంగాణ**

**సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్ అమలు చేయాలి - బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్**

**వికారాబాద్ జిల్లా**
**28 మే (రిపబ్లిక్ న్యూస్)**



దేశంలో మరియు రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు విధి విధానాలను తెలియజేయాలని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని వెంకట్ యాదవ్ డిమాండ్ చేశారు.బుధవారం తాండూరు పట్టణంలో న్యాయవాది కే గోపాల్ లో బిసి నాయకులు మీడియా సమావేశానికి నిర్వహించారు ఈ సమావేశంలో తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని వెంకట్ యాదవ్ ,బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ .. దేశంలో మరియు రాష్ట్రంలో బీసీల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు వారి వైఖరిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. అలాగే దేశంలో రాష్ట్రంలో బీసీ లెక్కలను ప్రజల ముందు ఉంచాలని అన్నారు. అనంతరం బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుల, తాండూరు బిసి కన్వీనర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల్లో అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో జరిగిన కుల జన గణన లెక్కలను వాటి వివరాలను ప్రజల ముందు ఉంచి ప్రజలకు ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత ఉండాలి అని అన్నారు భారత రాజ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



కల్పించినటువంటి జనాభా ప్రతిపాదన ప్రకారం సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక రంగాలలో వారి వాటా ఉండాలి తెలియజేశారు. రానున్న రోజుల్లో సబండవర్గాలన్నీ కలుపుకొని బహుజనులంతా ఏకమై ఐకమత్యాన్ని చాటుతూ రాజ్యాధికారాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాండూరు న్యాయవాది కే గోపాల్, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షూకూర్ ,బీసీ సంఘం నాయకులు యాదయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు అరుణ్ రాజ్ న్యాయవాది జిలాని తదితరులు ఉన్నారు.

## మెగా జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని

# మీ కల సహకారం చేసుకోండి

**-కరణ్ కోట్ ఎస్ ఐ పి.విట్టల్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా 28 మే (రిపబ్లిక్ న్యూస్)**




తాండూరు నియోజకవర్గ నిరుద్యోగ యువత కోసం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఒక వరం లాంటిదని కరణ్ కోట్ ఎస్ ఐ పి.విట్టల్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు మండలం నిరుద్యోగ్యులను ఉద్దేశించి ఎస్సై విట్టల్ రెడ్డి మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. 50 కంపెనీలు 10000 మంది కి ఉపాధి కల్పించేందుకు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వటానికి ముందుకు వస్తున్నాయని అన్నారు. నిరుద్యోగుల కల నెరవేరేటానికి ఇది మంచి అవకాశం అని అన్నారు నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## గ్రూప్-1, గ్రూప్-2కు ఎన్నికైన తాండూరు యువకుడు క్రాంతి కుమార్.

**అభినందించిన తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు పలు సంఘాల నాయకులు, బందు మిత్రులు**

**తాండూరు 28 మే (రిపబ్లిక్ న్యూస్)**



ఇటీవల విడుదల అయిన గ్రూప్-1, గ్రూప్ %-% 2లలో ఉత్తీర్ణత సాధించి రెండు పోస్టులకు అర్హత సాధించిన క్రాంతి కుమార్ కుపలువురు న్యాయవాదులు ,పలు సంఘం నాయకులు అభినందించి సన్మానించారు. బుధవారం తాండూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది కురువ గోపాల్ కుమారుడు కురువ క్రాంతి కుమార్ ఇటీవల జరిగిన గ్రూప్ - 1, గ్రూప్ - 2 పోస్టులలో ఉద్యోగాలకు పరీక్షలు రాశాడు. రెండు ఉద్యోగాలకు ఎంపికయ్యాడు. తాండూరు ప్రాంతం నుంచి గ్రూప్ - 1 పోస్టుకు ఎంపిక కావడం తో క్రాంతి కుమార్ ను తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్ బుధవారం తాండూరు కు వచ్చి అభినందించారు. అదేవిధంగా బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్, సంఘం సభ్యులు సయ్యద్ షుకూర్, అరుణ్ రాజ్ తదితరులు కూడా క్రాంతికుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

## రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి

# మహానాడులో తీర్మానాలు చేయాలి

**- ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలి**
**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు**




రాయలసీమలో అభివృద్ధి, సంక్షేమానికి మహానాడులో తీర్మానాలు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యతనివ్వాలని, ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. నంద్యాల జిల్లా సిపిఐ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి ఎన్. రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలని, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఒక కీలకమైన దశ, దిశను ఈ మహానాడులో ప్రకటించాలని, అలాగే మహానాడులో రాయలసీమకు నీటి వనరులు అందించే హంద్రీ - నీవా,గాలేరు - నగరి, సిద్ధేశ్వరం అలుగు, గుండ్రేవుల ప్రాజెక్టులను పూర్తి చేసేలా తీర్మానాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకోసారి రాష్ట్ర మహాసభలను జరుపుకుంటుందని, అందులో భాగంగా ఆగస్టు 22 నుండి 25వ తేదీ వరకు ఒంగోలులో రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, అలాగే జాతీయ మహాసభలు చండీగఢ్ లో సెప్టెంబర్ 25, 26 తేదీల్లో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.గత వైకాపా ప్రభుత్వం అన్నమయ్య ప్రాజెక్టులో వారి నాయకులు విచ్చలవిడిగా ఇసుక దోపిడీ చేసి అన్నమయ్య ప్రాజెక్టు వరదల్లో కొట్టుకుపోయేలా చేశారని ఆరోపించారు. వాటి పునర్నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పహల్గాంలో తీవ్రవాదులు దాడి చేసి ఇన్ని రోజులైనా ఆ తీవ్రవాదులను పట్టుకోవడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పినందువల్లే యుద్ధం నిలిపివేశారని, ట్రంప్ కుమారులేమో పాకిస్తాన్ తో చేతులు కలిపి వేలకోట్ల రూపాయల వ్యాపారాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికల కోసం మోడీ ఎవరినైనా బలి తీసుకుంటారని ఆరోపించారు. మతసామరస్యం, లౌకికవాదం కోసం సిపిఐ రాష్ట్రంలో, దేశంలో అన్ని వర్గాల ప్రజలకు, వృత్తుల వారికి అండగా ఉంటుందని, వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని ముప్పాళ్ళ నాగేశ్వరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి. రామచంద్రయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలన బయట పల్లకి మోత, ఇంట్లో ఈగల మోత అన్నట్లు ఉందన్నారు. మనదేశంలో 60 శాతం మంది రైతులు వ్యవసాయాధారిత పంటలు పండిఅంటున్నారని, మరి అటువంటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా, రైతుల కోసం నల్ల చట్టాలను తెచ్చి వారి ఆత్మహత్యలకు కారణమయ్యారని ఆరోపించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు 40 సంవత్సరాల అనుభవం ఉందని అంటాడని, మరి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎందుకు అమలు చేయాలని నిలదీశారు. తిరిగి ఖరీఫ్ సీజన్ వస్తుందని, ఇప్పటికీ విత్తనాలు పూర్తిగా లేవని ఆయన ఆరోపించారు. మహానాడులో జరుగుతున్న కడపలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, కడపలో స్టీల్ ప్లాంట్ ను నిర్మించాలని, వలసల నివారణకు చర్యలు తీసుకోవాలని తీర్మానించాలని ఆయన కోరారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో నిలిపివేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని, బెంగళూరు-హుబ్లీ, కర్నూల్ నుండి ప్రస్తుత రాజధాని విజయవాడకు రైళ్ళను నడపాలని, గతంలో రద్దు చేసిన రైళ్లను తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో

# జిల్లా కలెక్టర్ సతీమణి కాన్పు





**పాల్వంచ/28 మే (రిపబ్లిక్ న్యూస్)** పాల్వంచవైద్య ఆసుపత్రి లో బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యంపై నమ్మకం పెంచాలని కలెక్టర్ దంపతులు తెలిపారు.




## ఆకట్టుకుంటున్న 'మిరాయ్' టీజర్

కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ సజ్జ, మంచు మనోజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'మిరాయ్'. తాజాగా ఈ చిత్రం టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 'జరగబోయేది మారణహోమం శిధిలం కాబోతుంది అశోకుడి ఆశయం' అంటూ మొదలైన టీజర్ ఆసక్తిగా సాగింది. నాలుగు పుస్తకాలు, వంద ప్రశ్నలు, ఒక కర్ర అంటూ తేజ సజ్జ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. మంచుకొండల్లో పెద్ద పక్షి నుంచి తప్పించుకుంటూ వెళ్లడం, రైలుపై నుంచి పరుగులు పెడుతూ చేసే సాహస సన్నివేశాలు బాగున్నాయి. విజువల్ ఎఫెక్ట్స్ మూవీపై అంచనాలు పెంచాయి. మొత్తంగా ఈ టీజర్ మాత్రం ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉన్నారని చెప్పవచ్చు. అలాగే పాన్ ఇండియా లెవెల్లో దుమ్ము లేపేలా ఈ టీజర్ కనిపిస్తుంది. నెగిటివ్ షేడ్ లో మంచు మనోజ్ ఆశ్చర్యపరిస్తే, తేజ సజ్జ హను మాన్ తర్వాత మరోసారి మంచి సినిమా ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ విజువల్ వండర్ సెప్టెంబర్ 5న విడుదల కానుంది.

# 'హరిహర వీరమల్లు' నుంచి 'తార తార' సాంగ్ వచ్చేసింది

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచరస్ నుంచి మరో పాటను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం' సాంగ్స్ శ్రోతులను ఆకట్టుకున్నాయి.తాజాగా హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్ చేశారు. 'తార తార నా కళ్లు.. వెన్నెల పూత నా ఒళ్లు' అంటూ సాగే ఈ పాటకు శ్రీహర్ష లిరిక్స్ అందించగా... లిప్సిక, ఆదిత్య అయ్యంగార్ ఆలపించారు. నిధి అగర్వాల్ తన అందాలతో ఆకట్టుకుంది.ఈ మూవీని రెండు పార్టులుగా తెరకెక్కించనుండగా.. ఫస్ట్ పార్ట్ 'హరిహర వీరమల్లు: స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో జూన్ 12న వరల్డ్‌వైడ్‌గా రిలీజ్ కానుంది. పవన్ సరసన హీరోయిన్‌గా నిధి అగర్వాల్ నటించగా.. అనుపమ్ ఖేర్, బాబీ డియోల్, నోరాహి ఫతేహి, విక్రమ్ జీత్, జిషుసేన్ గుప్తా, సునీల్, నాజర్, కబీర్ సింగ్, సుబ్బరాజు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఎ.దయాకర్‌రావు మూవీని నిర్మిస్తున్నారు. క్రిష్ జాగర్లమూడి, జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం.కీరవాణి బాణీలు అందించారు.




## ముంబయిలో 'ఓజీ' స్టైలిష్ లుక్‌లో పవన్..



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం జెట్ స్పీడ్‌తో తాను ఒప్పుకున్న సినిమాలను పూర్తి చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇందులో భాగంగానే ఒక్కో సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఇప్పటికే 'హరిహర వీరమల్లు' షూటింగ్‌ను పూర్తి చేశారు. ఈ మూవీ అన్ని పనులు పూర్తి చేసుకుని జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక మరో మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'ఓజీ'. ఇందులో పవన్ పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపిస్తుండటంతో అభిమానులు వేయి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇక ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్లు, వీడియో సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. 'అలాంటోడు మళ్లీ వస్తున్నాడంటే' అంటూ సాగే పాటకు విపరీతమైన క్రేజ్ వచ్చింది. ఇక ఈ మూవీ షూటింగ్ విషయానికి వస్తే.. ప్రస్తుతం 'ఓజీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇది చివరి దశకు చేరుకుంది. కొన్ని సన్నివేశాలు పవన్ పై చిత్రీకరించి షూటింగ్‌ను క్లోజ్ చేయనున్నారు. ఇందులో భాగంగానే తాజా షూటింగ్‌లో పవన్ పాల్గొన్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో జరుగుతోంది. దీంతో ముంబయి వీధుల్లో పవన్ సందడి చేశారు. గ్యాంగ్ స్టర్ గా కొత్త లుక్‌లో పవర్‌స్టార్ అదరగొట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. యువ దర్శకుడు సుజిత్ తెరకెక్కిస్తున్న ఓజీలో పవన్ సరసన హీరోయిన్‌గా ప్రియాంక మోహన్ నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను దసరా కానుకగా సెప్టెంబర్ 25న విడుదల చేయనున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే.

## షష్టిపూర్తి ఒక ఎమోషనల్ ఫ్యామిలీ సినిమా : హీరో రూపేష్



ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం షష్టిపూర్తి ఈ నెల 30న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ తండ్రి, కొడుకుల మధ్య ఉన్న భావోద్వేగ సంబంధాలను, కుటుంబ విలువలను చక్కగా చూపించే ఈ సినిమా సెంటిమెంట్, ప్రేమ, అనుబంధాల మేళవింపుతో సాగనుంది. ఈ సినిమాకు దర్శకుడిగా పవన్ ప్రభా పరిచయమవుతుండగా, హీరోగా రూపేష్ నటించడమే కాకుండా, నిర్మాతగానూ వ్యవహరించారు. ఈ సినిమా విషయంలో రూపేష్ తన పర్సనల్ బాండింగ్ ను షేర్ చేసుకున్నారు. మొదట ఈ కథలో తనకున్న పాత్రకు కొత్త నటుడిని తీసుకుందామనుకున్నప్పటికి, స్క్రిప్ట్ చదివిన తరువాత తనకే ఆ పాత్ర బాగా సూటవుతుందని భావించి స్వయంగా నటించేందుకు ముందుకు వచ్చారు. నిర్మాతగా మాత్రమే కాదు, నటుడిగా తనలోని భావోద్వేగాలను వ్యక్తీకరించడంలో వచ్చిన అనుభవం మరింత సంతృప్తినిచ్చిందని చెప్పారు. ఇది కేవలం కథకు అనుబంధంగా తీసిన సినిమా కాదు, ప్రతి కుటుంబంలో ఎదురయ్యే అనుభూతులను తాకేలా రూపొందించబడి ఉండడం విశేషం. సంగీత దిగ్గజం ఇళయరాజా అందించిన బాణీలు ఇప్పటికే ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. కథలో ఉన్న భిన్న భావోద్వేగాలకు అనుగుణంగా ఒక్కో పాటకు వేర్వేరు వర్షన్లు రూపొందించడం విశేషం. ఈ అపూర్వమైన మ్యూజిక్ కోలాబరేషన్‌కి సాహిత్యరచయిత చైతన్య ప్రసాద్ కృషిని ప్రత్యేకంగా గుర్తించిన రూపేష్, కృతజ్ఞతలు తెలిపారు. సినిమా ప్రేమికులకు మాత్రమే కాదు, మ్యూజిక్ లవర్స్‌కు కూడా ఇది ఓ ప్రత్యేక అనుభవంగా నిలవబోతోంది.

## బ్యాక్ టు బ్యాక్ హిట్‌తో మీనూ మేడం బిజీ బిజీ



టాలీవుడ్‌లో ప్రస్తుతం మీనాక్షి చౌదరి టైం నడుస్తోంది. రాబోయే రోజుల్లో యంగ్ స్టార్ హీరోలకు జోడీగా ఈ అమ్మడు నటించబోతుంది. గత ఏడాదిలో లక్కీ భాస్కర్ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ఈ ఏడాది ఆరంభంలో వెంకటేష్‌తో కలిసి అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో నటించి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆ సినిమాలో పోలీస్ ఆఫీసర్‌గా, వెంకటేష్ మాజీ ప్రియురాలు అయిన మీనూ పాత్రలో ఈమె నటించి మెప్పించింది. ముఖ్యంగా మీనాక్షి చౌదరి అందంతో పాటు, అభినయం తో మెప్పించింది.గత ఏడాది ఆరంభంలో గుంటూరు కారం సినిమాలో నటించింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించడంతో పాటు, ఆ సినిమా హిట్ కాకపోవడంతో మీనాక్షి చౌదరికి నిరాశే మిగిలింది. ఆ తర్వాత తమిళ్ సూపర్ స్టార్ విజయ్‌తో కలిసి ది గోట్ సినిమాలోనూ నటించింది. ఆ సినిమాతో తమిళనాట కూడా ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. అయితే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు సూపర్ హిట్ కావడంతో టాలీవుడ్‌లోనే ఈమెకు ఎక్కువగా ఆఫర్లు వచ్చాయి. ప్రస్తుతం ఈమె రెండు క్రేజీ సినిమాల్లో ఈమె నటిస్తుంది. ఆ రెండు సినిమాల్లో ఒకటి ఈ ఏడాది విడుదల కానుండగా, మరోటి వచ్చే ఏడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న అనగనగా ఒక రాజు సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా రోజులు అయింది. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను నిర్మిస్తున్న నేపథ్యంలో అంచనాలు మరింత పెరిగాయి. ఆ మధ్య నవీన్ పొలిశెట్టి, మీనాక్షి చౌదరి ల వీడియో ఒకటి బయటకు వచ్చింది. వీరిద్దరికి సరి జోడీ అంటూ అంతా ప్రశంసించారు.

## థియేటర్ల బంద్ చిన్న విషయం కాదు.. ఎవరో మిస్ గైడ్ చేశారు: రాజేంద్రప్రసాద్



టాలీవుడ్ సీనియర్ నటుడు రాజేంద్రప్రసాద్ తాజా పరిణామాలపై స్పందించారు. థియేటర్ల బంద్ అనేది చిన్న విషయం కాదన్నారు. ఎవరో తప్పుడు వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారని అన్నారు. ఈ మేరకు తన తాజాగా చిత్రం 'షష్టిపూర్తి' ప్రీరిలీజ్ వేడుకలో ఈ అంశంపై స్పందించారు. మే 30న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ... "థియేటర్లు మూసేయడం అనేది ఒకరు చెబితే చేసేది కాదు. అది సమష్టిగా తీసుకోవాల్సిన నిర్ణయం. ఎవరో కావాలనే వార్తలను సృష్టించి మిస్ గైడ్ చేశారు. చివరకు అది నిలబడలేదు కదా. ఇలాంటివి సృష్టించిన వారిని కనిపెడితే ఈ సమస్యకు ఫుల్‌స్టాప్ పడుతుంది. థియేటర్లను బంద్ చేస్తామనే మాట చిన్నది కాదు. ఇలాంటివి ఇంకెప్పుడూ జరగకూడదని కోరుకుంటున్నాను. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ విషయంలో బాధ్యత తీసుకుని దీని వెనుక ఎవరున్నారో కనిపెట్టాలని కోరడం హర్షించదగ్గ విషయం. ఇక, నేను ఎప్పుడూ డబ్బు సంపాదన కోసం సినిమాలు చేయలేదు. ఒకవేళ నేను సంపాదించిన డబ్బును కొందరు హీరోలు పెట్టుబడులు పెట్టినట్లు పెట్టి ఉంటే ఈపాటికి హైదరాబాద్, మద్రాసులలో వేల కోట్ల రూపాయల ఆస్తులు ఉండేవి. నేను సంపాదన గురించి పట్టించుకోకుండా కేవలం మంచి సినిమాలు చేశాను. పవన్ కల్యాణ్ నాకు తమ్ముడితో సమానం. కానీ, ఇప్పటివరకు ఆయన సినిమాల్లో నటించడం ఎందుకో కుదర్లేదు. త్వరలోనే ఆ అవకాశం రావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

## 'కన్నప్ప' నుంచి శ్రీకాళహస్తి సాంగ్ విడుదల



మంచు విష్ణు ప్రధాన పాత్రలో బాలీవుడ్ డైరెక్టర్ ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కన్నప్ప'. ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ జోరుగా ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన మూవీ పోస్టర్లు, పాటలు, టీజర్లు, ట్రైలర్ కన్నప్పపై భారీ అంచనాలు నెలకొల్పాయి. ఇక, ఈ మూవీ ద్వారా మోహన్ బాబు మనవరాళ్లు, విష్ణు కూతుళ్లు అరియానా, వివియానా కూడా తెరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వారి తాలూకు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఇక, ఈ చిత్రంలో భాగంగా ఈ సోదరిమణులు శ్రీకాళహస్తి స్థలపురాణాన్ని వివరించే లిరికల్ వీడియోను తాజాగా చిత్రబృందం విడుదల చేసింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఈ పాటను రిలీజ్ చేశారు.కాగా, ఈ చిత్రంలో రెబల్ స్టార్ ప్రభాస్ అతిథి పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. అలాగే మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు.

# సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్

## జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు, ప్రతినిధి మే 28(రిపబ్లిక్ న్యూస్)**
విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1923 సంవత్సరం మే 28 వ తేదీన నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించడం జరిగిందన్నారు.. గుడివాడ ఆర్డీఓ గా తాను పని చేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు.. విద్యార్థి దశలో, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.. ప్రతిభ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టీఆర్ జీవితం మంచి ఉదాహరణ అన్నారు.. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు..అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు..రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.. క్రమ శిక్షణ, పట్టుదల తో ఆయన జీవితంలో అనేక విజయాలు సాధించారన్నారు. రాజకీయ జీవితంలో విజయం సాధించి దాదాపు 7 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు.. 72 సంవత్సరాల జీవిత కాలంలో ప్రభుత్వం నుండి పద్మశ్రీ ,ఫిలింఫేర్ అవార్డులు చాలా తీసుకున్నారన్నారు.సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు.. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ఒక సందేశాన్ని ఇస్తాయన్నారు.. సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి లాంటి సినిమాలు దేశభక్తి ని రగిలిస్తాయన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు.. దర్శకత్వం, నిర్మాతగా చేస్తూ, నటుడిగా మూడు, ఐదు పాత్రలు చేయగలుగుతున్నారంటే ఆయనలో ఉన్న ప్రతిభ, వృత్తి పట్ల ఉన్న మక్కువను తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఎన్టీఆర్ గురించి కొనియాడారు.జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు..నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజల కోసం 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లోని పాటలను పాడి అందరినీ ఉల్లాస పరిచారు%ా%.సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.అంతకముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారులు, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు గ్రూపుల మహిళలు, స్వచ్ఛంద సంస్థల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా

## బహిరంగ మద్యపానం, జూదం తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక డ్రోన్ నిఘా - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా







**నంద్యాల క్రైం, మే 28, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని అన్ని సబ్ డివిజన్ల పరిధిలో చట్ట వ్యతిరేక ,అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాక పండుగ సందర్భాలలో, ఊరేగింపులు, ర్యాలీలు, సభలు, సమావేశాలు ఇలా సందర్భం ఏదైనా డ్రోన్ కెమెరాలను వినియోగించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజల సంక్షేమం కొరకు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు అనగా జూదం (పేకాట), బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, ఈవ్ టీజింగ్, గ్రామ, పట్టణ శివారు ప్రాంతాలలో నేరం జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలలో, నిర్మానుష్యమైన ప్రదేశాలు, తోటలు మొదలగు ప్రదేశాలలో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా కొనసాగుతుంది. నంద్యాల జిల్లాలో వివిధ ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచి బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించుచున్న వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది.

# చురుకుగా కదులుతున్న రుతుపవనాలు... ఏపీకి భారీ వర్ష సూచన




ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ ముఖ్యమైన సమాచారం అందించింది. నైరుతి రుతుపవనాలు బుధవారం (మే 28) నాటికి రాష్ట్రమంతటా పూర్తిగా విస్తరించాయని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ఈ పరిణామంతో రానున్న రెండు రోజుల పాటు కోస్తాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని, దీనికి తోడు బలమైన ఈదురు గాలులు కూడా వీస్తాయని ఆయన తెలిపారు.ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా గోదావరి, నాగావళి, వంశధార నదులకు ఆకస్మిక వరదలు సంభవించే ప్రమాదం ఉందని కూర్మనాథ్ హెచ్చరించారు. ఈ నదీ పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు గ్రామాల ప్రజలు తక్షణమే అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వరద ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగానికి ఇప్పటికే అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశామని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఒక ప్రకటనలో పేర్కొంది.

రాష్ట్ర హోం మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు, నదీ తీరాలు, సరస్సులు, చెరువులు, కాలువల సమీపంలోని ముంపునకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ తెలియజేసింది. ఈ హెచ్చరిక బోర్డులపై సురక్షితంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సహాయం కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ల సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించాలని కూడా సూచించారు.

**రానున్న రెండు రోజులకు వర్ష సూచన**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, రేపు (మే 29, గురువారం) శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అదేవిధంగా, ఏలూరు, ఎన్టీఆర్, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, శ్రీసత్యసాయి జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడే సూచనలున్నాయని కూర్మనాథ్ వివరించారు.ఇక శుక్రవారం (మే 30) నాడు అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఉపాధి హామీ లో లక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు తప్పవు

## నలుగురు ఎంపిడిఓ లు, ఏపీఓ లకు షో కాజ్ నోటీసులు జారీ

## జూన్ మొదటి వారం లోపు పెండింగ్లో ఉన్న గోకులం నిర్మాణాలు పూర్తి చేయండి -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు ప్రతినిధి మే 28 (రిపబ్లిక్ న్యూస్)**
, ఉపాధి హామీ లోలక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం ఉపాధి హామీ పథకం అమలుపై స్పెషల్ ఆఫీసర్లు,ఎంపీడీవోలు ఏపీడీలు ఏపీవోలు తత్తర అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రతి రోజు లక్ష 50 వేల మంది కూలీలకు పనులు కల్పించే విధంగా లక్ష్యాల్ని నిర్దేశించడం జరిగిందని, అందులో కేవలం లక్ష 3 వేల మంది మాత్రమే హాజరు అయ్యారన్నారు.. ఈరోజు పనులకు కల్పించి నిర్దేశించిన లక్ష్యాల్లో గోనెగండ్ల, తుగ్గలి, ఆదోని, పత్తికొండ మండలాలు చాలా వెనుకబడి ఉన్నారన్నారు.. ఎమ్మిగనూరు, ఆస్పరి, ఆదోని, నందవరం, ఓర్వకల్లు, ఆలూరు, పెద్దకడుబూరు మండలాలు 50 శాతం లోపు లక్ష్యాలు సాధించారని, పురోగతి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల ఎంపిడిఓ లను ఆదేశించారు.ఫారం పాండ్స్ పనులు పూర్తి చేయడంలో మద్దికేర మండలం చాలా బాగా చేశారని కలెక్టర్ మద్దికేర ఎంపిడిఓ ను అభినందించారు%ా% ఆలూరు, వెల్దుర్తి, తుగ్గలి మండలాలు కూడా బాగానే చేశారన్నారు.. కోడుమూరు, నందవరం, దేవనకొండ, గోనెగండ్ల చాలా వెనుకబడి ఉన్నారన్నారు.. వారానికి 50 మేరకు లక్ష్యాలను పెట్టుకుంటే సాధించేందుకు వీలవుతుందన్నారు.. గోనెగండ్ల, కౌతాళం, ఆదోని మండలాలు ఉపాధి హామీ పనులకు సంబంధించి ప్రతి అంశంలోనూ చాలా వెనుకబడి ఉన్నారని, పురోగతి తీసుకొని రావాలన్నారు.హార్టికల్చర్ ప్లాంటేషన్ కి సంబంధించి భూములను త్వరితగతిన గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. గోకులం నిర్మాణాలకు సంబంధించి పనులు పూర్తి చేయడంలో వెల్దుర్తి, కల్లూరు, దేవనకొండ, సి. బెలగల్, ఓర్వకల్లు, కర్నూలు మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయని పురోగతి తీసుకొని రావాలన్నారు.. జూన్ మొదటి వారం లోపు గోకులం నిర్మాణాలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో డ్వామా పిడి వెంకటరమణయ్య, అన్ని మండలాలు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి రహిత ప్రపంచ దినోత్సవ మెగా సేవా కార్యక్రమం ప్రారంభించిన మలబార్ గోల్డ్ గ్రూప్

**-నేడు ప్రపంచ ఆకలి రహిత దినోత్సవం. - నంద్యాలలో ప్రారంభించిన డాక్టర్ రవికృష్ణ**

**- దేశవ్యాప్తంగా ప్రతిరోజు 70 వేల మందికి మలబార్ గోల్డ్ షో రూముల ఆధ్వర్యంలో అన్నదానం**

**- కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆకలి రహిత ప్రపంచ అన్నదానం కోసం 160 కోట్లు కేటాయించిన మలబార్ గ్రూపు**

**- మరో 150 కోట్లు విద్య, పర్యావరణ, మహిళా సాధికారత, ఆరోగ్య సేవా కార్యక్రమాల కోసం వెచ్చిస్తున్న మలబార్ గోల్డ్ గ్రూప్**

**నంద్యాల మే 28 (రిపబ్లిక్ న్యూస్) :**
మే 28వ తేదీ ప్రపంచ ఆకలి రహిత దినోత్సవం సందర్భంగా మలబార్ గోల్డ్ గ్రూప్ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆకలి రహిత ప్రపంచ సేవా కార్యక్రమం లో భాగంగా,బుధవారం నంద్యాలలో శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్ లో ఉన్న మలబార్ గోల్డ్ షోరూం దగ్గర అన్నదాన సేవలను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, ఈ సేవా పథకం పోస్టర్ ను ఆవిష్కరించారు.మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ మాట్లాడుతూ మలబార్ గోల్డ్ గ్రూప్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా తమ లాభాలలో 5 శాతం నిధులు సేవా కార్యక్రమాలకు కేటాయించి అందులో ఆకలి రహిత ప్రపంచ లక్ష్యం తో 160 కోట్లు ఖర్చు పెట్టి ప్రతిరోజు దేశవ్యాప్తంగా 70 వేల భోజనాలు అందజేస్తున్నారని, గత మూడు సంవత్సరాల కాలంలో రెండు కోట్ల 40 లక్షల భోజనాల అందజేయగా,ఈ ఒక్క సంవత్సరమే అంత మందికి భోజనాలు అందజేయాలని మలబార్ గ్రూప్ చైర్మన్ అహ్మద్ నిర్ణయిం తీసుకున్నారని తెలిపారు. అంతేకాకుండా మలబార్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు,మహిళా సాధికారత, ఉచిత ఆరోగ్య సేవలు, పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమాల కోసం మరో 150 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు.

డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ మలబార్ గ్రూప్ పేదల ఆకలి తీర్చడానికి భారీ సేవా కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. నంద్యాలలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణను మలబార్ సంస్థ ప్రతినిధులు సత్కరించారు.

ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ నంద్యాల డైరెక్టర్ మైఈజ్ , ప్రత్యేక ఆహ్వానితుడిగా వల్లంకొండ జగన్, నంద్యాల షోరూం మేనేజర్లు సుధాకర్, గోపి, ప్రతినిధులు మన్సూర్, కిషోర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు




**నంద్యాలలో మలబార్ గోల్డ్ ఆకలి రహిత ప్రపంచ సేవా కార్యక్రమం ప్రారంభిస్తున్న డాక్టర్ రవి కృష్ణ**

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాఫ్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com